క్లుప్తంగా

రేపు కాంగ్రెస్ సంకల్ప యాత్ర

దేవరుప్పుల: మండలంలోని పలు గ్రామాల్లో రేపు గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తెలిపారు. ఈ నెల 26 (రేపు)న సింగరాజుపల్లిలో ఉదయం 9 నుంచి 10:30 గంటల వరకు, ధరావత్ తండాలో ఉదయం 11 నుంచి 12:30 గంటలకు, బంజరలో మధ్యాహ్నం 1గంట నుంచి 2:30 వరకు, పెద్దమడూరులో సాయంత్రం 4 నుంచి 6:30 గంటల వరకు, ధర్మగడ్డ తండాలో సాయంత్రం 7 నుంచి 10 గంటల వరకు జరిగే సంకల్ప యాత్రకు నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డితోపాటు టీపీసీసీ, జిల్లా, మండల నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. విధిగా పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసే సిబ్బందిని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమ సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సొంతంగా ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున 15 మంది సిబ్బందికి మొత్తం దసరా పండుగ కానుకగా అందజేశారు. అదేవిధంగా మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. కారోబార్ సలీమ్, వాటర్‌మన్ రచ్చ శ్రీనివాస్, పండుగ శ్రీకాంత్, భూక్య గణేష్ తదితర పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన కొంగరి చింటు అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పేద కుటుంబం కావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 2 లక్షల చెక్కును మృతుడి తండ్రి కొంగరి శివకు బీఆర్‌ఎస్ జిల్లా యువజన నాయకుడు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి, సర్పంచ్ రాజ్‌కుమార్ అందజేశారు. సట్ల లింగయ్య, రవిచందర్, ఉట్కూరి సునయ్, కిషన్‌ప్రసాద్, రంజిత్, రవి, పూర్ణచందర్ పాల్గొన్నారు.

అమెరికాలో బతుకమ్మ వేడుకలు



చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన స్వాతి, స్నేహనిధి ఆధ్వర్యంలో అమెరికాలోని న్యూ మెక్సికోలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

అన్నారంలో ప్రార్థనలు



పాలకుర్తి: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలవాలని యువకులు సోమవారం అన్నారం షరీఫ్ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాలకుర్తి మండలానికి చెందిన కేయూ జేఏసీ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు మేడారం సుధాకర్ ఆధ్వర్యంలో యువకులు గ్రామంలో ప్రచారం చేస్తూ అన్నారం షరీఫ్ ఆలయంలో పూజ చేశారు. సోషల్ మీడియా ఇన్‌చార్జ్ జలగం నాగరాజు, జోగు కృష్ణ, వంగాల అశోక్, తోకల శోభన్, నవీన్, మహేష్, ఈశ్వర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

‘కడియం శ్రీహరికే దళిత సంఘాల మద్దతు’

చిల్పూరు: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కడియం శ్రీహరికే నియోజకవర్గ దళిత సంఘాల మద్దతు ఉంటుందని ఆ సంఘం నాయకుడు కనకం రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద నియోజకవర్గ కోఆర్డినేటర్ గద్దమీది వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో కడియం వెంటే ఉంటూ బీఆర్‌ఎస్ పార్టీ గెలుపుకోసం పాటుపడతామన్నారు. మంద రమేష్, ఇల్లందుల వెంకటస్వామి, ఎడ్ల మహిపాల్, చొక్కయ్య, జీడి ఆనందం, మంతెన రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హోమం

దేవరుప్పుల: దేవీశరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా వాసవీమాత ఆలయంలో చండి పరమేశ్వరీ పీఠం ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ అవసరాల ప్రసాద్‌శర్మ పర్యవేక్షణలో వైభవంగా హోమం నిర్వహించారు. తొమ్మిది రోజులు దీక్షబూనిన భక్తులు మాల విరమణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుక్కా రామయ్య, గజ్జి సోమయ్య, బెలిదెనర్సయ్య, వనమాల సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా

జనగామ: మూలబావి సీతారామచంద్రస్వామి ఆలయంలో..



జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న శ్రీనగర్ కాలనీవాసులు



జనగామ: హనుమకొండరోడ్డు ఏరియాలో..



జనగామ: పూజలో సీఐ, ఎస్సైలు



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి (దసరా) వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జనగామ పట్టణంతోపాటు జీపీల్లో ప్రజాప్రతినిధులు, పోలీస్‌స్టేషన్లలో సీఐలు, ఎస్సైలు ఆయుధపూజ నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ప్రజలు జమ్మిచెట్ల వద్ద నిర్వహించిన పూజల్లో పాల్గొని జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలుచోట్ల నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఉత్సాహంగా తిలకించారు. - సాక్షి నెట్‌వర్క్



నర్మెట: ఆయుధపూజలో సీఐ, ఎస్సై, సిబ్బంది



జనగామ: పాతబీటు బజార్‌లో రావణవధలో పాల్గొన్న ప్రజలు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



బచ్చన్నపేట: కొన్నెలో దహనం అవుతున్న రావణ ప్రతిమ



పాలకుర్తి: బొడ్రాయికి పూజ చేస్తున్న సర్పంచ్



రఘునాథపల్లి: ఆయుధ పూజ చేస్తున్న సీఐ



రఘునాథపల్లి: జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న సర్పంచ్



చిల్పూరు: పాలపిట్ట దర్శనానికి వెళ్తున్న ఎంపీపీ



స్టేషన్‌ఘన్‌పూర్: ఆయుధపూజలో సీఐ, ఎస్సైలు



నర్మెట: మచ్చుపహాడ్‌లో.. శిరాజ్ గుప్తా



నర్మెట: డప్పులతో శమీపూజకు బయలుదేరిన సర్పంచ్ కమలాకర్‌రెడ్డి, ప్రజలు



స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండలో..



స్టేషన్‌ఘన్‌పూర్: దసరా వేడుకల్లో ఎమ్మెల్యే రాజయ్య



చిల్పూరు: శమీపూజలో శ్రీధర్‌రావు



జనగామ రూరల్: శమీపూజకు వెళ్తున్న ప్రజలు



దేవరుప్పుల: ఆయుధ పూజ చేస్తున ఎస్సై



కొడకండ్ల: లక్ష్మక్కపల్లిలో..



జఫర్‌గఢ్: ఆయుధపూజ చేస్తున్న ఎస్సై, సిబ్బంది

బడుగుల అభివృద్ధే ధర్మ సమాజ్ పార్టీ లక్ష్యం

జనగామ రూరల్: బడుగుల అభివృద్ధే ధర్మ సమాజ్ పార్టీ లక్ష్యం అని పట్టణ నాయకుడు శేఖర్ మహరాజ్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో అశోక విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోకుడి రాజ్యంలో స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో ఉన్న రాజ్యాన్ని మళ్లీ స్థాపించాలంటే విశారధన్ మహారాజ్‌తోనే సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో టార్చి లైట్ గుర్తుకు ఓటు వేసి ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాలని కోరారు. ప్రచార కమిటీ సభ్యులు రాజు, కనకయ్య, అనిల్, రవి, భాను, రాము, సురేష్ పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహాల నిమజ్జనం



దుర్గామాతకు పూజలు



దుర్గామాత ఊరేగింపు



లింగాలఘణపురంలో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

దేవరుప్పుల: దసరా పర్వదినం పురస్కరించుకొని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు నిర్వహించిన నిర్వాహకులు బుధవారం దుర్గామాత విగ్రహాన్ని పురవీధుల్లో ప్రదర్శన చేస్తూ రాత్రి చెరువులో నిమజ్జనం చేశారు. మండలంలోని కడవెండి, చిన్నమడూరు, పెద్దమడూరు తదితర గ్రామాల్లో గణేష్ ఉత్సవాలకు తీసిపోకుండా దీక్షాపరులు, భజనమండలి సభ్యులు, కోలాట బృందంచే ఆటపాట నిర్వహించారు. కామారెడ్డిగూడెం వాసవీ మాత ఆలయంలో చండీపీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ దీక్షాపరులకు ఇరుముడి తరహాలో మాలవితరణచేయగా, దైవమూర్తులకు మొక్కులు చెల్లించుకునేందుకు తరలివెళ్లారు.

బచ్చన్నపేట: పలుగ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను మంగళవారం రాత్రి నిమజ్జనం చేశారు. దుర్గామాత విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తులు, గ్రామస్తులు పూజలు చేశారు.

లింగాలఘణపురం: మండల కేంద్రం, వనపర్తి, వడిచర్ల గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గామాతను ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. సర్పంచ్ విజయ్‌మనోహర్, ఎంపీటీసీ భిక్షపతితో పాటు ఉత్సవ నిర్వాహకులు బుట్టిరెడ్డి రంజిత్‌రెడ్డి, కృష్ణ, సాయి, ఉప్పలయ్య, జంపన్న, రవి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో బరోడాబ్యాంకు వద్ద దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన మంగళవారం అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. నవరాత్రులు ముగిసిన సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ చేపట్టి నిమజ్జనం చేశారు. ఎంపీటీసీ బూర్ల లతాశంకర్, ఉత్సవకమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టినట్లు ఎస్సై కంకల సతీష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న నిర్వహించనున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా కోడ్ రాష్ట్ర వ్యాప్తంగా అమలులో ఉందన్నారు. వాహనాల్లో వెళ్లేవారు రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని అన్నారు. త్వరలో మెయిన్ రోడ్డులో చెక్ పోస్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేశామన్నారు. కార్యక్రమంలో సీఆర్‌ఎఫ్ బలగాలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



కొమ్మూరి వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై

బాధిత కుటుంబాలకు పరామర్శ



నర్మెట: పరామర్శిస్తున్న నర్సింహారెడ్డి

చిల్పూరు: పల్లగుట్టలో చిల్పూరు ఆలయ డైరెక్టర్, బీఆర్‌ఎస్ మండల నాయకుడు వేల్పుల గట్టయ్య తండ్రి కొమురయ్య అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. కాగా, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ మానస, ఎంపీటీసీ ఝాన్సి, బొట్టు చేరాలు, జీడి రమేష్, ఆనందం ఉన్నారు.

నర్మెటలో..

నర్మెట: మండలకేంద్రానికి చెందిన తుప్పుడు అండాళు (60) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. కాగా, విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి మృతురాలి కుటుంబాన్ని సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి వేర్వేరుగా పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కన్నెబోయిన అంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ, గొట్టె వెంకటయ్య, బెడదం సుధాకర్, చెవుల రాజు, లింగం ఉన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో కొంగరి వజ్రమ్మ మృతి చెందింది. కాగా, బీఆర్‌ఎస్ మండల సమన్వయకర్త పల్లా సుందర్ రాం రెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ పులిగిల్ల సుధాకర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు బాసిపెల్లి యాకయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి కోటయ్య, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజలు కోరుకున్న పాలన అందించేది కాంగ్రెస్సే



చిల్పూరు: ప్రజలు బీఆర్‌ఎస్ ప్రభుత్వానిపై వ్యతిరేకంగా ఉన్నారని, వారు కోరుకున్న పాలన కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అందిస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలోని సియోను ప్రార్థనా మందిరంలో ఫాదర్ సిమోను ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవులందరూ తన గెలుపునకు కృషిచేయాలని కోరారు. పార్టీ అధ్యక్షుడు సురేష్, శోభ, బట్టమేకల లక్ష్మయ్య, ఇల్లందుల యాదగిరి, మామిడాల యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు సహకరించాలి

కొడకండ్ల: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా శాంతిభద్రతలకు విఘాగం కలుగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ కోరారు. మంగళవారం సాయంత్రం మండలకేంద్రంలో నిర్వహించిన పోలీస్ కవాతులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, కొడకండ్ల, పాలకుర్తి ఎస్సైలు శ్రవణ్‌కుమార్, శ్రీకాంత్, బీఎస్‌ఎఫ్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

భరోసా ఇవ్వని ‘ఉపాధి’

- నాలుగు నెలలుగా కూలీలకు అందని వేతనాలు
- పెండింగ్‌లో రూ.1.50 కోట్లు
- ఆందోళనలో కూలీలు



గోవర్ధనగిరిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

రఘునాథపల్లి: గ్రామాల్లో వలసలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలకు భరోసా ఇవ్వలేకపోతుంది. ఎంతో కష్టపడి పనిచేసిన కూలీలకు జూలై నుంచి నాలుగు నెలలుగా వేతనాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండుగలు ఎలా జరుపుకోవాలని వాపోతున్నారు. మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో 13 వేల జాబ్‌కార్డులు ఉన్నాయి. ఇందులో 8 వేల మంది యాక్టివ్ లేబర్స్‌గా పని చేస్తున్నారు. పనిచేస్తేనే పూట గడిసే ఎన్నో కుటుంబాలవారు ఈజీఎస్ డబ్బుల కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. ఉపాధి డబ్బుల కోసం కూలీలు గ్రామాల్లోని క్షేత్ర సహాయకుల ఇళ్లతో పాటు మండల పరిషత్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండలంలోని ఉపాధి కూలీలకు రూ.1.50 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి కూలీలకు వేతన బకాయిలను ఖాతాల్లో జమ చేయాలని కోరుతున్నారు.

పెద్ద సార్లు పట్టించుకోవాలి..



నాలుగు నెలలుగా కూలీ డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. 12 వారాలుగా డబ్బులు రావడం లేదు. ఎవరిని అడిగినా సరైన సమాధానం చెప్పడం లేదు. ఇప్పటికైనా పెద్ద సార్లు పట్టించుకొని తమ కూలి డబ్బులు ఖాతాలో జమ చేయాలి.

- మంతపురం యాదమ్మ, ఉపాధి కూలీ, కన్నాయపల్లి

ఇబ్బందికరంగా ఉంది..



వేతనాల కోసం కూలీలు నిత్యం తమను ప్రశ్నిస్తున్నారు. వారికి సమాధానం చెప్పలేక ఇబ్బందికరంగా ఉంది. నాలుగు నెలలుగా వేతనాలు ఖాతాల్లో జమ చేయక పోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో వేతనాలు ఖాతాలో జమ చేస్తామంటున్నారు.

- కుంట రవి, ఫీల్డ్ అసిస్టెంట్, గోవర్ధనగిరి

చెరువులో పడి రైతు మృతి



సంజీవ (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన రైతు ఇమ్మడిశెట్టి సంజీవ(50) ప్రమాదశాత్తు చెరువులో పడి సోమవారం రాత్రి మృతిచెందగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంజీవ వ్యవసాయంతో పాటు ప్రైవేట్ హమాలీగా పనిచేస్తున్నాడు. రోజూ మాదిరిగానే సంజీవ సోమవారం రాత్రి తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఇంటికి సైకిల్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో శివునిపల్లి చెరువు కట్టపై నుంచి వెళ్తుండగా ప్రమాదవశాత్తు సైకిల్ అదుపుతప్పి చెరువులోకి వెళ్లింది. దాంతో అతడు చెరువులో పడ్డాడు. నడుము నుంచి పై భాగం చెరువు నీళ్లలో ఉండగా అతడి కాళ్లు సైకిల్ ముందు టైరు పుల్లల్లో ఇరుక్కుపోవడంతో బయటికి రాలేకపోయాడు. ముఖం నీటిలో ఉండటంతో ఊపిరాడక మృతిచెందాడు. కాగా, మంగళవారం అటుగా వెళ్తున్న వారు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్సై నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. శవ పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య మల్లమ్మ, కుమారుడు రాకేష్ ఉన్నారు.